pending scanning


रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs.5.00 Paise.
మూల్యము : రూ.5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | सोमवार | ४ जूलई २०११/२३ जेष्ठा | संण्ड १९ |
| No. 2 | New Delhi | Monday | 4 July, 2011/23 Jyeshtha | Vol. 19 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 4 జూలై 2011 / 23 జ్యేష్ఠ | సంపుటము 19 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd March, 2011/Chaitra, 1933 Khara.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Advocates Act, 1961 [Act No.25 of 1961] (2) The Child Labour (Prohibition and Regulation) Act, 1986 [Act No. 61 of 1986] (3) The Designs Act, 2000 [Act No.16 of 2000] (4) The Commissions for Protection of Child Rights Act, 2005 [Act No. 4 of 2006] and (5) The State Emblem of India (Prohibition of Improper Use) Act, 2005 [Act No.50 of 2005] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) అడ్వకేట్ల చట్టము, 1961 (1961లోని 25వ చట్టము) (2) బాల శ్రామికుల (నిషేధ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1986 (1986లోని 61వ చట్టము) (3) డిజైనుల చట్టము, 2000 (2000లోని 16వ చట్టము) (4) బాలల హక్కుల రక్షణ కమీషన్ల చట్టము, 2005 (2006లోని 4వ చట్టము) మరియు (5) భారత ప్రతీక (అనుచితముగా ఉపయోగించుటను నిషేధించుటకైన) చట్టము, 2005 (2005లోని 50వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# బాలల హక్కుల రక్షణ కమీషన్ల చట్టము, 2005.
## (2006లోని 4వ చట్టము)

[2006, జనవరి 20వ తేదీ]

బాలల హక్కుల యొక్క ఉల్లంఘన లేక బాలలకు సంబంధించిన అపరాధముల యొక్క సత్వర విచారణ కొరకు బాలల న్యాయ స్థానములను మరియు బాలల హక్కులను రక్షించుటకై జాతీయ కమీషన్ ను మరియు రాజ్యా కమీషన్లను ఏర్పాటుచేయుట కొరకు సంబంధించిన లేక వాటికి ఆనుషంగికమైన విషయముల కొరకు నిబంధనలు చేయుటకైన చట్టము.

1990వ సంవత్సరములో ఐక్యరాజ్య సమితి (యు.ఎన్.) సాధారణ సభ శిఖరాగ్ర సమావేశములో పాల్గొని బాలల యొక్క మనుగడ, రక్షణ మరియు అభివృద్ధిపై ప్రఖ్యానమును ప్రతిపాదించినందుననూ;

మరియు 1992, డిసెంబరు 11వ తేదీనాడు బాలల యొక్క హక్కులపై ఒడంబడిక (సి.ఆర్.సీ.)ను భారత దేశము కూడా సమ్మతించినందుననూ;

మరియు బాలల హక్కుల ఒడంబడిక అంతర్జాతీయ సంధి అయినందున దానిలో పేర్కొనిన బాలల హక్కులను రక్షించుటకు అవసరమైన అన్ని చర్యలను తీసుకొనుటకు సంతకములు చేసిన రాజ్యములపై బాధ్యతను వహింపచేసినందుననూ;

మరియు బాలల హక్కులకు రక్షణ కల్పించుటకై ప్రభుత్వము తీసుకొన్న ఒకానొక ప్రస్తుత ప్రారంభ చర్యగా బాలల కొరకు చేసిన జాతీయ ఛార్టర్, 2003ను అంగీకరించినందుననూ;

మరియు 2002, మే నెలలో బాలలపై నిర్వహించిన ఐక్యరాజ్య సాధారణ సమితి ప్రత్యేక సదనములో ప్రస్తుత దశాబ్దము కొరకు సభ్య దేశాలచేత చేపట్టబడు కార్యకలాపములు మరియు లక్ష్యాలు, ఉద్దేశాలు మరియు కీలకమైన వాటితో కూడియున్న "బాలల కొరకు యోగ్యమయిన ప్రపంచము" అను పేరుతో వ్రాతమూలకమైన ఫలితాన్ని అంగీకరించినందుననూ;

ఈ విషయములో ప్రభుత్వముచేత అంగీకరించబడిన విధానాలను, బాలల హక్కుల ఒడంబడికలో విహితపరచబడినట్టి ప్రమాణాలను మరియు అన్ని ఇతర సంబంధిత అంతర్జాతీయ పత్రములను అమలులోనికి తెచ్చుటకై బాలలకు సంబంధించిన ఒక శాసనమును చేయుట ఆవశ్యకమైనందుననూ;

భారత గణ రాజ్యము యొక్క యాభై ఆరవ సంవత్సరములో ఈ క్రింది విధముగ శాసనము చేయబడినది:-

## అధ్యాయము-1

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును బాలల హక్కుల రక్షణ కమీషన్ల చట్టము, 2005 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా, యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా, రాజపత్రములో నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఎ) "ఛైర్-పర్సన్" అనగా కమీషను యొక్క ఛైర్-పర్సన్ లేక సందర్భాను-సారముగా రాజ్య కమీషను అని అర్థము;

(బి) "బాలల హక్కులు" అనుపదమునందు, 1989, నవంబరు 20వ తేదీనాడు బాలల హక్కులపై అంతర్జాతీయ ఒడంబడికలో అంగీకరించిన మరియు 1992, డిసెంబరు 11వ తేదీనాడు భారత ప్రభుత్వము చేత అనంతర సమర్థన చేసినట్టి బాలల హక్కులు చేరి యుండును;

(సి) "కమీషను" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద బాలల హక్కులను రక్షించుట కొరకై సంఘటితము చేసిన జాతీయ కమీషను అని అర్థము;

(డి) "సభ్యుడు" అనగా కమీషను యొక్క సభ్యుడు లేక సందర్భాను సారముగా రాజ్యకమీషను యొక్క సభ్యుడు అని అర్థము మరియు ఇందులో ఛైర్-పర్సన్ చేరియుండును;

(ఇ) "అధిసూచన" అనగా రాజపత్రములో ప్రచురించిన అధిసూచన అని అర్థము;

(ఎఫ్) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(జి) "రాజ్య కమీషను" అనగా 17వ పరిచ్ఛేదము క్రింద బాలల హక్కుల రక్షణ కొరకై సంఘటితము చేసిన రాజ్య కమీషను అని అర్థము;

## అధ్యాయము-2

## బాలలహక్కుల రక్షణ కొరకైన జాతీయ కమీషను

బాలల హక్కుల రక్షణ కొరకు జాతీయ కమీషన్ ను సంఘటితము చేయుట.

3. (1) ఈ చట్టము క్రింద ఒసగబడినట్టి అధికారాలను వినియోగించుటకు మరియు దానికి అప్పగించినట్టి కృత్యములను నిర్వర్తించుటకు బాలల హక్కుల రక్షణ కొరకైన జాతీయ కమీషనుగా పిలువబడు ఒక నికాయమును కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా సంఘటితము చేయవలెను.

(2) కమీషను ఈ క్రింది సభ్యులతో కూడి ఉండవలెను, వారెవరనగా,-

(ఎ) బాలల సంక్షేమమును పెంపొందించుటలో ఉత్కృష్ట కార్యములు చేసిన మరియు ప్రఖ్యాతిగాంచినట్టి వ్యక్తి ఛైర్-పర్సన్‌గాను; మరియు

(బి) ఈ క్రింది రంగాలలో పేరుగాంచిన, సామర్ధ్యముగల, చిత్తశుద్ధిగల సేవలో నున్న మరియు అనుభవము గల వ్యక్తుల నుండి కేంద్ర ప్రభుత్వముచేత నియమించబడు ఆరుగురు సభ్యులు, వారిలో కనీసము ఇద్దరు మహిళలై యుండవలెను, ఆ రంగములు ఏవనగా,-

(i) విద్య;

(ii) బాలల ఆరోగ్యము, రక్షణ, సంక్షేమము లేక బాలల అభివృద్ధి;

(iii) నిర్లక్ష్యము చేయబడిన లేక ఉపాంతము చేయబడిన బాలల లేక అంగవైకల్యము గల బాల నేరస్తుల న్యాయము లేక రక్షణ;

(iv) ఆపదలోనున్న బాలలను లేక బాలశ్రామికతను నిర్మూలించుట;

(v) బాలల మనస్తత్వ శాస్త్రము లేక సామాజిక శాస్త్రము; మరియు

(vi) బాలలకు సంబంధించిన శాసనములు.

(3) కమీషను యొక్క కార్యాలయము ఢిల్లీలో ఉండవలెను.

ఛైర్-పర్సన్ మరియు సభ్యుల యొక్క నియామకము.

4. కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఛైర్-పర్సన్‌ను మరియు ఇతర సభ్యులను నియమించవలెను:

అయితే, ఛైర్-పర్సను, మహిళా మరియు శిశు అభివృద్ధి విభాగము లేక మంత్రిత్వ శాఖ యొక్క ఇన్-ఛార్జి మంత్రి యొక్క నేతృత్వములో కేంద్ర ప్రభుత్వము చేత సంఘటితము చేయబడిన ముగ్గురు సభ్యుల ఎంపిక కమిటీ యొక్క సిఫారసులపై నియమించబడును.

ఛైర్-పర్సన్ మరియు సభ్యుల యొక్క పదవీకాలము మరియు సేవాషరతులు.

5.(1) ఛైర్-పర్సన్ మరియు ప్రతి సభ్యుడు అతడు పదవిలో చేరిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి వరకు పదవిని నిర్వహించవలెను:

అయితే, ఏ ఛైర్-పర్సన్ లేక సభ్యుడు అయినను రెండు కాలావధుల కంటే ఎక్కువ పదవిలో ఉండరాదు:

అంతేకాకుండా ఏ ఛైర్-పర్సన్ లేక ఎవరేని ఇతర సభ్యుడు అయినను,-

(ఎ) ఛైర్-పర్సన్ విషయములో అరువది అయిదు సంవత్సరముల వయస్సు; మరియు

(బి) సభ్యుని విషయములో అరువది సంవత్సరముల వయస్సు వచ్చిన తరువాత పదవిలో కొనసాగరాదు.

(2) ఛైర్-పర్సన్ లేక సభ్యుడు అతని చేవ్రాలు ద్వారా కేంద్ర ప్రభుత్వము నకు విన్నవిస్తూ ఏ సమయములోనైనను అతని పదవికి రాజీనామా చేయవచ్చును.

ఛైర్-పర్సన్ మరియు సభ్యుల యొక్క జీతము మరియు భత్యములు.

6. ఛైర్-పర్సన్ మరియు సభ్యులకు చెల్లించవలసిన జీతభత్యములు మరియు ఇతర నిబంధనలు మరియు సేవాషరతులు కేంద్ర ప్రభుత్వము చేత విహితపరచబడినట్లుగా ఉండవలెను:

అయితే, ఛైర్-పర్సన్ లేక సందర్భానుసారముగ సభ్యుని యొక్క జీతము మరియు భత్యములైనను లేక ఇతర నిబంధనలు మరియు సేవా షరతులైనను, అతని నియామకము తరువాత అతనికి అననుకూలముగా ఉండరాదు.

పదవి నుండి తొలగించుట.

7. (1) ఉప-పరిచ్ఛేదము(2) యొక్క నిబంధనలకు లోబడి నిరూపించబడిన దుర్వ్యర్తన లేక అసమర్థత కారణముపై కేంద్ర ప్రభుత్వము యొక్క ఉత్తరువు ద్వారా ఛైర్-పర్సన్ ను అతని పదవి నుండి తొలగించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమున్నప్పటికినీ, ఛైర్-పర్సన్ లేక సందర్భానుసారముగ అట్టి ఇతర సభ్యుడు,-

(ఎ) దివాలాదారుడని న్యాయ నిర్ణయముచేయబడినచో; లేక

(బి) అతని పదవి కాలావధిలో అతని పదవీ కర్తవ్యములకు చెందని ఏదేని వేతనికోద్యోగమునందు పనిచేయుచో; లేక

(సి) పనిచేయుటకు నిరాకరించినను లేక పనిచేయడానికి అసమర్థుడైనచో; లేక

(డి) అస్వస్థచిత్తుడైనచో మరియు సమర్థ న్యాయస్థానము చేత అట్లు ప్రఖ్యానింపబడినచో; లేక

(ఇ) అతడు పదవిని దురుపయోగపరచినందున అతనిని పదవిలో కొనసాగించుట వలన ప్రజాహితమునకు హానికరమైనచో; లేక

(ఎఫ్) కేంద్ర ప్రభుత్వము యొక్క అభిప్రాయములో నీతిబాహ్యతతో కూడుకున్నట్టి అపరాధమునకు నేరనిర్ణీతుడై కారావాసమునకు దండనోత్తరువుడైనచో; లేక

(జి) కమీషను నుండి గైరుహాజరుకైన సెలవు అనుమతిని పొందకుండా కమీషను యొక్క మూడు వరుస సమావేశములకు గైరుహాజరు అయినచో,

కేంద్ర ప్రభుత్వము ఉత్తరువు ద్వారా ఛైర్మన్ ను లేక సందర్భానుసారము అట్టి సభ్యుడిని పదవి నుండి తొలగించవచ్చును.

(3) ఈ విషయములో ఆ వ్యక్తికి విన్నవించుకొనుటకు అవకాశము నిచ్చునంత వరకు ఈ పరిచ్ఛేదము క్రింద ఏ వ్యక్తిని తొలగించరాదు.

ఛైర్-పర్సన్ లేక సభ్యుని ద్వారా పదవికి ఖాళీ ఏర్పడుట.

8. (1) ఛైర్-పర్సన్ లేక సందర్భానుసారముగా సభ్యుడు,-

(ఎ) 7వ పరిచ్ఛేదములో తెలిపిన ఏవేని నిరర్హతలకు లోనైనచో; లేక

(బి) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము(2) క్రింద అతడు రాజీనామా సమర్పించినప్పుడు,

అతని స్థానము ఖాళీ అగును.

(2) మరణము, రాజీనామా లేక ఇతర విధమైన కారణముచే ఛైర్-పర్సన్ లేక సభ్యుని యొక్క పదవిలో ఆకస్మిక ఖాళీస్థానము ఏర్పడినచో, అట్టి ఖాళీని 4వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలననుసరించి తొంబది దినముల కాలావధి లోపల క్రొత్త నియామకము జరుపుట ద్వారా భర్తీచేయవలెను మరియు ఆ విధంగా నియామకము చేయబడిన వ్యక్తి, అతడు ఎవరి స్థానములో నియమించబడినాడో, అట్టి ఛైర్-పర్సన్ లేక సందర్భానుసారము అట్టి సభ్యుని యొక్క మిగిలిన పదవీ కాలావధి వరకు ఆ పదవిని నిర్వహించవలెను.

ఖాళీలు మొదలగు వాటివలన కమీషన్ యొక్క చర్యలు అమాన్య మొనర్చబడరాదు.

9. కమీషన్ యొక్క కార్యము లేక చర్య-

(ఎ) కమీషన్ ను సంఘటితము చేయుటలో లేక దానిలోని ఏదేని ఖాళీలో ఏదేని లోపము; లేక

(బి) ఛైర్-పర్సన్ గా లేక సభ్యునిగా ఒక వ్యక్తిని నియమించుటలోని ఏదేని లోపము; లేక

(సి) కేసు యొక్క ప్రతిభపై ప్రభావము చూపనట్టి కమీషన్ యొక్క ప్రక్రియలో ఏదేని క్రమరాహిత్యమున్నదనే

కారణ మాత్రముననే అమాన్య మొనర్చబడరాదు.

J-152-26

కార్యకలాపములను నిర్వహించుట కొరకైన ప్రక్రియ.

10. (1) ఛైర్-పర్సన్ సబబని భావించినట్టి సమయములో దాని యొక్క కార్యాలయము వద్ద క్రమబద్ధంగా కమీషను సమావేశము కావలెను. అయితే, దాని యొక్క చివరి మరియు తదుపరి సమావేశము మధ్య వ్యవధి మూడు మాసముల కంటె ఎక్కువ ఉండరాదు.

(2) సమావేశములో అన్ని నిర్ణయములు మెజారిటీననుసరించి తీసుకొనవలెను:

అయితే, సమానంగా వచ్చిన ఓట్ల విషయములో, ఛైర్-పర్సన్ లేక ఆయన సమావేశములో లేనప్పుడు ఆ సమావేశమునకు అధ్యక్షత వహించు వ్యక్తి, రెండవ లేక నిర్ణాయక ఓటును వినియోగించవలెను.

(3) ఏదేని కారణము వలన ఛైర్-పర్సన్ కమీషను యొక్క సమావేశమునకు హాజరుకాలేకపోయినప్పుడు, సమావేశమునకు హాజరు అయిన సభ్యులచే తమలో నుండి ఒకరిని ఎంపిక చేయబడినట్టి ఎవరేని సభ్యుడు అధ్యక్షత వహించవలెను.

(4) కమీషను దానియొక్క సమావేశములోని కార్యకలాపములను నిర్వహించుటలో అట్టి సమావేశములోని కోరముతో సహా కేంద్ర ప్రభుత్వముచేత విహితపరచబడినట్టి నియమముల యొక్క ప్రక్రియను పాటించబడునట్లు చూడవలెను.

(5) కమీషను యొక్క అన్ని ఉత్తరువులు మరియు నిర్ణయములు సభ్య-కార్యదర్శి లేక ఈ విషయములో సభ్య-కార్యదర్శి చేత ప్రాధికారమీయబడిన కమీషను యొక్క ఎవరేని ఇతర అధికారి చేత అధిప్రమాణీకరించబడవలెను.

కమీషన్ యొక్క సభ్యకార్యదర్శి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులు.

11. (1) కమీషను యొక్క సభ్య-కార్యదర్శిగా భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి లేక అదనపు కార్యదర్శి హోదాకంటే తక్కువ కానట్టి అధికారిని కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమించవలెను మరియు కమీషనుకు వాటి యొక్క కృత్యములను సమర్థవంతముగా నిర్వహించుట కొరకు అవసరమైనట్లుగా అట్టి ఇతర అధికారులకు మరియు ఉద్యోగులకు అందుబాటులో ఉంచవలెను.

(2) సభ్యకార్యదర్శి కమీషను వ్యవహారముల యొక్క సముచిత పరిపాలన కొరకు మరియు దాని యొక్క రోజువారి నిర్వహణకు బాధ్యత వహించవలెను మరియు కేంద్ర ప్రభుత్వము చేత విహితపరచబడినట్టి ఇతర అధికారములను వినియోగించవలెను, మరియు నిర్వహించవలెను మరియు అట్టి ఇతర కర్తవ్య ములను నిర్వ ర్తించవలెను.

(3) కమీషను యొక్క ప్రయోజనము కొరకు నియమింపబడిన సభ్య-కార్యదర్శి, ఇతర అధికారుల మరియు ఉద్యోగుల యొక్క జీతము, వారికి చెల్లించదగు భత్యములు, మరియు ఇతర నిబంధనలు మరియు సేవా షరతులు కేంద్ర ప్రభుత్వముచేత విహితపరచ బడినట్లుగా ఉండవలెను.

జీతములు మరియు భత్యములు అనుదానముల నుండి చెల్లింపబడుట.

12. 11వ పరిచ్ఛేదములో నిర్దేశించబడినట్టి సభ్య-కార్యదర్శి, ఇతర అధికారులు మరియు ఉద్యోగులకు చెల్లించదగు జీతములు, భత్యములు మరియు పింఛన్లతో సహా ఛైర్-పర్సన్ మరియు సభ్యులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములు మరియు పరిపాలన ఖర్చులు 27వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడినట్టి అనుదానముల నుండి చెల్లించవలెను.

## అధ్యాయము - 3

## కమీషను యొక్క కృత్యములు మరియు అధికారములు

కమీషను యొక్క కృత్యములు.

13. (1) కమీషను, ఈ క్రింద తెలిపిన అన్ని లేక ఏవేని కృత్యములను నిర్వర్తింప వలెను, అవేవనగా:-

(ఎ) బాలల హక్కులను రక్షించుటకు తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద లేదా దాని ద్వారా నిబంధింపబడినట్టి సంరక్షణ చర్యలను పరీక్షించవలెను మరియు పునర్విలోకన చేయవలెను మరియు వాటిని కట్టుదిట్టమైన అమలు కొరకు చర్యలను సిఫారసు చేయవలెను;

(బి) సంరక్షణ చర్యల పనితీరుపై నివేదికలను కమీషను తాను సబబని భావించినట్లుగా వార్షికంగాను మరియు అట్టి ఇతర అంతరావధులలో కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలెను.

(సి) బాలల హక్కుల ఉల్లంఘనను పరిశీలించవలెను మరియు అట్టి కేసులలో చర్యలను ప్రారంభించుటకు సిఫారసు చేయవలెను;

(డి) ఉగ్రవాదం, మతకల్లోలాలు, దొమ్మీ, ప్రకృతి వైపరీత్యాలు, గృహ హింస హెచ్.ఐ.వి/ఎయిడ్స్, అవినీతికర వ్యాపారము, కష్టపెట్టడం, చిత్రహింస మరియు శోషణ, పోర్నోగ్రఫీ మరియు వ్యభిచారమునకు గురియైన బాలలు వారి హక్కులను అనుభవించుటలోని ఆటంకముల యొక్క అన్ని విషయములను పరిశీలించవలెను మరియు సముచితమైన ప్రత్యుపాయ చర్యలను సిఫారసు చేయవలెను;

(ఇ) దురావస్థ, ఉపాంతము చేయబడిన మరియు ఆపదలో నష్టపోయిన బాలలు, శాసనపరంగా సంఘర్షణ లోనున్న బాలలు, బాలనేరస్థులు, కుటుంబరహిత బాలలు మరియు ఖైదీల యొక్క బాలలతోసహా ప్రత్యేక శ్రద్ధ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు సంబంధించిన అన్ని విషయములను పరిశీలించవలెన మరియు సముచితమైన ప్రత్యుపాయ చర్యలను సిఫారసు చేయవలెను;

(ఎఫ్) సంధులను మరియు ఇతర అంతర్జాతీయ వ్యవహారములను అధ్యయనము చేయవలెను మరియు ప్రస్తుతమున్న విధానాలను, కార్యక్రమములను మరియు బాలల హక్కులపై ఇతర కార్యకలాపముల నియతకాలిక పునర్విలోకనమును చేపట్టవలెను మరియు బాలల అభివృద్ధి కొరకు వాటిని కట్టుదిట్టంగా అమలుపరచుటకు సిఫారసులను చేయవలెను;

(జి) బాలల హక్కుల రంగములో పరిశోధనను చేపట్టవలెను మరియు పెంపొందించవలెను.

(హెచ్) సంఘములోని వివిధ వర్గములలో బాలల హక్కుల సాహిత్యాన్ని విస్తరింప జేయవలెను మరియు ప్రచురణల, మాధ్యమము, గోష్ఠులు మరియు లభ్యమగు ఇతర మార్గముల ద్వారా ఆ హక్కుల రక్షణ కొరకు లభ్యమగు సంరక్షణ చర్యల యొక్క అవగాహనను పెంపొందించవలెను;

(ఐ) చికిత్స, సంస్కరణ లేక రక్షణ ప్రయోజనముల కొరకు బాలలను నిరోధించి నప్పుడు లేక ఉంచినప్పుడు సాంఘిక వ్యవస్థ చేత నడుపబడు ఏదేని వ్యవస్థతో సహా కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని రాజ్య ప్రభుత్వము లేక ఏదేని ఇతర ప్రాధికార నియంత్రణ క్రింద ఏదేని బాల నేరస్థుల అభిరక్షణ సదనమును లేక ఏదేని ఇతర నివాస స్థలమును లేక బాలల కొరకైన సంస్థను తనిఖీ చేయవలెను లేక తనిఖీ చేయించవలెను, మరియు అవసరమని భావించినచో వాటిపై ప్రత్యుపాయ చర్యను తీసుకొనవలెను.

(జె) ఈ క్రింది వాటికి సంబంధించినట్టి విషయములపై తనంతతానుగా నోటీసు లోనికి తీసుకొని ఫిర్యాదులను పరిశీలించవలెను,-

(i) బాలల హక్కులను లేకుండా చేయుట మరియు అతిక్రమణించుట;

(ii) బాలల రక్షణ మరియు అభివృద్ధి కొరకు నిబంధించబడిన శాసనములను అమలుపరచకుండుట;

(iii) విధాన నిర్ణయములను, మార్గదర్శక సూత్రాలను లేక కష్టముల ఉపశమన-ములకు ఉద్దేశించబడినట్టి అనుదేశములను పాటించనప్పుడు అట్టి బాలలకు సహాయము చేయుటకు మరియు వారికి సంక్షేమమును చేకూర్చుటకు,

లేక అట్టి విషయములనుండి ఉత్పన్నమగు వాదాంశములను సముచిత ప్రాధికారముల వరకు తీసుకు వెళ్లవలెను; మరియు

(కె) బాలల హక్కులను పెంపొందించుట కొరకు అవసరమని భావించినట్టి ఇతర కృత్యములను మరియు పై కృత్యములకు అనుబంధముగా ఉన్నట్టి ఏదేని ఇతర విషయములు.

(2) రాజ్య కమీషను లేక తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద సంఘటితము చేయబడిన ఏదేని ఇతర కమీషను సమక్షమున పెండింగు లోనున్నట్టి ఏదేని విషయములో కమీషను పరిశీలన చేయరాదు.

పరిశీలనకు సంబంధించిన అధికారాలు

1908లోని 5వ చట్టము.

14.(1) 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (జె)లో నిర్దేశించ బడినట్టి ఏదేని విషయములో కమీషను పరిశీలించుచున్నప్పుడు మరియు ప్రత్యేకంగా ఈ క్రింది విషయములలో, (సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద దావాను విచారించుచున్న-ప్పుడు సివిలు న్యాయ స్థానమునకు గల అధికారాలనే కలిగియుండును, అవేవనగా,-

(ఎ) ఎవరేని వ్యక్తిని పిలుచుట మరియు హాజరుపరచుట మరియు ప్రమాణముపై పరీక్షించుట;

(బి) ఏదేని దస్తావేజును వెల్లడిచేయుట మరియు దాఖలుపరచుట;

(సి) ప్రమాణపత్రములపై సాక్ష్యమును తీసుకొనుట;

(డి) ఏదేని ప్రభుత్వ రికార్డును లేక దానియొక్క ప్రతిని ఏదేని న్యాయ స్థానము లేక కార్యాలయము నుండి అభ్యర్థించుట; మరియు

(ఇ) సాక్షులను లేక దస్తావేజులను పరీక్షించుట కొరకు కమీషన్లను జారీ చేయుట.

(2) కేసును విచారించుటకు అధికారిత పరిధి కలిగియున్న మెజిస్ట్రేటుకు ఏదేని కేసును పంపించుటకు కమీషను అధికారము కలిగియుండును మరియు అట్లు పంపబడిన ఆ కేసు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లోని 346వ పరిచ్ఛేదము క్రింద అతనికి పంపబడి నట్లుగానే మెజిస్ట్రేటు నిందితునిపై ఫిర్యాదును ఆకర్ణించుటకు ఉపక్రమించవలెను.

1974లోని 2వ చట్టము.

పరిశీలన తరువాత చర్యలు.

15. ఈ చట్టము క్రింద నిర్వహించిన పరిశీలన ముగిసిన మీదట ఈ క్రింది చర్యలలో ఏదేని ఒక దానిని కమీషను తీసుకొన వచ్చును, అవేవనగా:-

(i) తీవ్ర స్వభావము గల బాలల హక్కుల అతిక్రమణ జరిగినదని లేక తత్సమయ మున అమలునందున్న ఏదేని శాసనము యొక్క నిబంధనలకు ఉల్లంఘన జరిగినదని పరిశీలనలో వెల్లడిఅయినప్పుడు, అభియోగము కొరకు చర్యలను లేక సంబంధిత వ్యక్తి లేక వ్యక్తులపై కమీషను తాను సబబని భావించినట్టి ఇతర చర్యను ప్రారంభించాలని సంబంధిత ప్రభుత్వమునకు లేక ప్రాధికారమునకు అది సిఫారసు చేయవచ్చును.

(ii) న్యాయస్థానములు అవసరమని భావించినట్టి రిట్లు దాఖలు చేయుట కొరకు లేక అట్టి ఆదేశముల, ఉత్తర్వుల కొరకు సర్వోన్నత న్యాయస్థానమునకు లేక సంబంధిత ఉన్నత న్యాయస్థానమునకు వెళ్లవచ్చును.

(iii) కమీషను అవసరమని భావించినచో బాధితునికి లేక అతని కుటుంబ సభ్యులకు అట్టి మధ్యంతర భృతిని మంజూరుచేయుట కొరకు సంబంధిత ప్రభుత్వమునకు లేక ప్రాధికారమునకు సిఫారసు చేయవచ్చును.

J-152-27

కమీషను యొక్క వార్షిక మరియు ప్రత్యేక నివేదికలు.

16.(1) కమీషను కేంద్ర ప్రభుత్వమునకు మరియు సంబంధిత రాజ్యప్రభుత్వమునకు వార్షిక నివేదికను సమర్పించవలెను మరియు ఏదేని విషయముపై అది అత్యవసరమైనదని లేక ముఖ్యమైనదని, వార్షిక నివేదిక సమర్పించునంత వరకు దానిని ఆపివుంచలేనిదని భావించినచో ఏ సమయములోనైనను ప్రత్యేక నివేదికలను సమర్పించవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వము మరియు సందర్భానుసారముగ సంబంధిత రాజ్య ప్రభుత్వము కమీషను యొక్క సిఫారసులపై తీసుకొన్న లేక తీసుకొనుటకు ప్రతిపాదించబడిన చర్య యొక్క జ్ఞాపక పత్రముతోసహా పార్లమెంటు లేక సందర్భానుసారముగ రాజ్య శాసన సభ యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచబడు కమీషను యొక్క వార్షిక మరియు ప్రత్యేక నివేదికలను, మరియు సిఫారసులను ఒప్పుకొనలేక పోవడానికి గల కారణములు ఏవేని ఉన్నట్లయితే వాటిని, అట్టి నివేదిక అందిన తేదీనుండి ఒక సంవత్సర కాలావధి లోపల తయారు చేయవలెను.

(3) కేంద్ర ప్రభుత్వము చేత విహితపరచబడినట్లుగా అట్టి ప్రరూపము లేక రీతిలో మరియు అట్టి వివరములను కలిగియున్నట్టి వార్షిక నివేదికను తయారుచేయవలెను.

## అధ్యాయము - 4

## బాలల హక్కులను రక్షించుట కొరకైన రాజ్య కమీషన్లు

బాలల హక్కులను రక్షించుట కొరకైన రాజ్య కమీషను సంఘటన.

17.(1) ఈ అధ్యాయము క్రింద రాజ్య కమీషను దానిపై ఒసగబడిన అధికారాలను వినియోగించుటకు మరియు దానికి అప్పగించబడిన కృత్యములను నిర్వర్తించుటకు బాలల హక్కుల రక్షణ కొరకైన కమీషనును .................... (రాజ్యము యొక్క పేరు) పిలువబడు నికాయమును రాజ్య ప్రభుత్వము సంఘటితము చేయవచ్చును.

(2) రాజ్య కమీషను ఈ క్రింది సభ్యులతో కూడి ఉండవలెను, వారెవరనగా:-

(ఎ) బాలల సంక్షేమమును పెంపొందించుట కొరకు గణనీయమైన సేవ చేసినట్టి మరియు ప్రఖ్యాతిగాంచిన వ్యక్తి ఛైర్-పర్సన్‌గాను; మరియు

(బి) ఈ క్రింది రంగములలో ప్రఖ్యాతిగాంచిన, సామర్థ్యముగల, చిత్తశుద్ధిగల, స్థాయి మరియు అనుభవము గల వ్యక్తుల నుండి ప్రభుత్వము చేత నియమింపబడు ఆరుగురు సభ్యులు అందులో కనీసము ఇద్దరు మహిళలై యుండవలెను. ఆ రంగములేవనగా,-

(i) విద్య;

(ii) బాలల ఆరోగ్యము, రక్షణ, సంక్షేమము లేక బాలల అభివృద్ధి;

(iii) నిర్లక్ష్యము చేయబడిన లేక ఉపాంతము చేయబడిన బాలల లేక అంగవైకల్యము గల బాల నేరస్తుల న్యాయము లేక రక్షణ;

(iv) ఆపదలోనున్న బాలలను లేక బాల శ్రామికతను నిర్మూలించుట;

(v) బాలల మనస్తత్వ శాస్త్రము లేక సామాజిక శాస్త్రము; మరియు

(vi) బాలలకు సంబంధించిన శాసనములు.

(3) రాజ్య కమీషను యొక్క ప్రధాన కార్యస్థానము రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్ధిష్టపరచినట్టి స్థలములో ఉండవలెను.

చైర్-పర్సన్ మరియు ఇతర సభ్యులను నియమించుట.

18. రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా చైర్-పర్సన్ ను మరియు ఇతర సభ్యులను నియమించవలెను.

అయితే, చైర్-పర్సన్ బాలల విషయములను నిర్వహించుచున్న విభాగము యొక్క ఇన్-ఛార్జి మంత్రి అధ్యక్షత క్రింద రాజ్య ప్రభుత్వము చేత సంఘటితము చేయబడినట్టి ముగ్గురు సభ్యుల యొక్క ఎంపిక కమిటీ సిఫారసులపై నియమింపబడవలెను.

చైర్-పర్సన్ మరియు సభ్యుల యొక్క పదవీకాలావధి మరియు సేవా షరతులు.

19. (1) చైర్-పర్సన్ మరియు ప్రతి సభ్యుడు అతడు పదవిలో చేరిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి వరకు పదవిని నిర్వహించవలెను.

అయితే, చైర్-పర్సన్ అయినను లేక సభ్యుడైనను రెండు పదవీ కాలావధుల కంటే మించి పదవిలో ఉండరాదు.

అంతేకాకుండా, చైర్-పర్సన్ అయినను లేక ఎవరేని ఇతర సభ్యుడైనను అతడు,-

(ఎ) చైర్-పర్సన్ విషయములో అరువది అయిదు సంవత్సరముల వయస్సు; మరియు

(బి) సభ్యుని విషయములో అరువది సంవత్సరముల వయస్సు,

వచ్చిన మీదట అట్టి పదవిలో ఉండరాదు.

(2) చైర్-పర్సన్ లేక సభ్యుడు అతని చేవ్రాలుతో వ్రాతమూలకంగా రాజ్య ప్రభుత్వమునకు తెలియజేయుచూ ఏ సమయములోనైనను అతని పదవికి రాజీనామా చేయవచ్చును.

చైర్-పర్సన్ మరియు సభ్యుల యొక్క జీతము మరియు భత్యములు.

20. చైర్-షర్సన్ మరియు సభ్యునికి చెల్లించదగు జీతములు, భత్యములు ఇతర నిబంధనలు మరియు సేవాషరతులు రాజ్య ప్రభుత్వముచేత విహితపరచబడునట్లు ఉండవలెను.

అయితే, చైర్-పర్సన్ లేక సభ్యుని యొక్క జీత భత్యములు లేక ఇతర నిబంధనలు మరియు సేవాషరతులు అతని నియామకము తరువాత అతనికి అననుకూలముగా ఉండరాదు.

రాజ్యకమీషను యొక్క కార్యదర్శి, అధికారులు మరియు ఇతర ఉద్యోగులు.

21.(1) రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా రాజ్య ప్రభుత్వ కార్యదర్శి హోదా కంటే తక్కువకానట్టి అధికారిని రాజ్య కమీషను యొక్క కార్యదర్శిగా నియమించవలెను మరియు రాజ్య కమీషను తన కృత్యములను సమర్ధవంతముగా నిర్వర్తించుట కొరకు అవసరమని భావించినట్టి ఇతర అధికారులను మరియు ఉద్యోగులను దానికి అందుబాటులో ఉంచవలెను.

(2) కార్యదర్శి, రాజ్య కమీషను యొక్క వ్యవహారములను సముచితముగా నిర్వహించుట కొరకు మరియు దానియొక్క రోజువారీ నిర్వహణకు బాధ్యత వహించ వలెను మరియు రాజ్య ప్రభుత్వము చేత విహితపరచబడినట్టి ఇతర అధికారాలను వినియోగించవలెను మరియు అట్టి ఇతర కర్తవ్యములను నిర్వహించవలెను మరియు నిర్వర్తించ వలెను .

(3) రాజ్య కమీషను కొరకు నియమించబడిన కార్యదర్శి, ఇతర అధికారుల మరియు ఉద్యోగులకు చెల్లించదగు జీతభత్యములు, ఇతర నిబంధనలు మరియు సేవాషరతులు రాజ్య ప్రభుత్వముచేత విహితపరచబడునట్లుగా ఉండవలెను.

అనుదానముల నుండి జీతములు మరియు భత్యములు చెల్లించుట.

22. 21వ పరిచ్ఛేదములో నిర్దేశించబడినట్లుగా కార్యదర్శి, ఇతర అధికారులు మరియు ఉద్యోగులకు చెల్లించదగు జీతములు, భత్యములు మరియు పింఛన్లతో సహా ఛైర్-పర్సన్ మరియు సభ్యులకు చెల్లించదగు జీతములు మరియు భత్యములు మరియు పరిపాలన వ్యయములు 28వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన అనుదానముల నుండి చెల్లించవలెను.

రాజ్య కమీషను యొక్క వార్షిక మరియు ప్రత్యేక నివేదిక.

23.(1) రాజ్య కమీషను వార్షిక నివేదికను రాజ్య ప్రభుత్వమునకు సమర్పించవలెను మరియు ఏదేని విషయముపై అది అత్యవసరమని లేక ముఖ్యమైనదని, వార్షిక నివేదికను సమర్పించునంత వరకు దానిని ఆపివుంచలేనిదని భావించినచో ఏ సమయములోనైనను ప్రత్యేక నివేదికలను సమర్పించ వచ్చును.

(2) రాజ్యమునకు సంబంధించిన సిఫారసులపై తీసుకొన్న లేక తీసుకొనుటకు ప్రతిపాదించబడిన చర్యను విశదీకరించిన జ్ఞాపన పత్రము మరియు ఏవేని అట్టి సిఫారసులను ఒప్పుకొనలేకపోవడానికి గల కారణములు ఏవేని ఉన్నట్లయితే, వాటితోసహా శాసనసభ రెండు సదనములు కలిగియున్నప్పుడు దాని యొక్క ప్రతి సదనము సమక్షమున, లేక అట్టి శాసనసభ ఒకే సదనము కలిగియున్నట్లయితే ఆ సదనము సమక్షమున ఉంచుటకు ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించినట్టి అన్ని నివేదికలను రాజ్య ప్రభుత్వము తయారు చేయవలెను.

(3) రాజ్య ప్రభుత్వము చేత విహితపరచబడినట్లుగా అట్టి ప్రరూపము లేక రీతిలో మరియు అట్టి వివరములను కలిగియున్నట్టి వార్షిక నివేదికను తయారు చేయవలెను.

బాలల హక్కులను రక్షించుట కొరకు జాతీయ కమీషనుకు సంబంధించిన కొన్ని నిబంధనలు రాజ్య కమీషనుకు వర్తింపజేయుట.

24. 7, 8, 9, 10 పరిచ్ఛేదములు, 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) మరియు 14 మరియు 15వ పరిచ్ఛేదముల యొక్క నిబంధనలు రాజ్యకమీషనుకు వర్తింపజేయవలెను మరియు అవి ఈ క్రింది మార్పులకు లోబడి ప్రభావము కలిగియుండును, అవేవనగా:-

(ఎ) "కమీషను"కు చేయు నిర్దేశములను "రాజ్యకమీషను"కు చేయు నిర్దేశములుగా అన్వయించుకొనవలెను;

(బి) "కేంద్ర ప్రభుత్వము"నకు చేయు నిర్దేశములను "రాజ్యప్రభుత్వము" నకు చేయు నిర్దేశములుగా అన్వయించుకొనవలెను; మరియు

(సి) "సభ్య-కార్యదర్శి"కి చేయు నిర్దేశములను "కార్యదర్శి"కి చేయు నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

## అధ్యాయము-5

## బాలల న్యాయస్థానములు

బాలల న్యాయ స్థానములు.

25. బాలలకు సంబంధించిన అపరాధముల లేక బాలల హక్కుల ఉల్లంఘనపై సత్వర విచారణ అందించుట కొరకు రాజ్య ప్రభుత్వము ఉన్నత న్యాయస్థానము యొక్క ప్రధాన న్యాయాధీశుని ఏకీభావముతో, అధిసూచన ద్వారా సదరు అపరాధములను విచారించుటకు, రాజ్యములో కనీసము ఒక సెషన్సు న్యాయస్థానము నైనను లేక ప్రతి జిల్లాకు ఒక సెషన్సు న్యాయస్థానమైనను బాలల న్యాయ స్థానముగా నిర్దిష్టపరచవలెను:

అయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు-

(ఎ) సెషన్సు న్యాయస్థానము ఇంతకు ముందే ప్రత్యేక న్యాయస్థానముగా నిర్దిష్ట పరచబడియున్నట్లయితే; లేక

(బి) ప్రత్యేక న్యాయస్థానము ఇంతకుముందే సంఘటితము చేసియున్నట్లయితే, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద అట్టి అపరాధముల కొరకు వర్తింపజేయరాదు.

ప్రత్యేక పబ్లికు ప్రాసిక్యూటరు.

26. రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా ప్రతి బాలల న్యాయస్థానము కొరకు పబ్లికు ప్రాసిక్యూటరును నిర్దిష్టపరచవలెను లేక ఆ న్యాయ స్థానములో కేసులను నిర్వహించుట కొరకు న్యాయవాది వృత్తిలో ఏడు సంవత్సరముల అనుభవమునకు తక్కువ కాకుండ ఉన్నట్టి న్యాయవాదిని ప్రత్యేక పబ్లికు ప్రాసిక్యూటరుగా నియమించవలెను.

J-152-28

## అధ్యాయము-6

## విత్తము, లెక్కలు మరియు ఆడిటు

కేంద్ర ప్రభుత్వము చేయబడు అనుదానములు.

27.(1) కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో శాసనము ద్వారా పార్లమెంటుచే చేయబడిన వినియోజనము తరువాత ఈ చట్టము నిమిత్తము వినియోగించుట కొరకు కేంద్ర ప్రభుత్వము సబబని భావించినట్టి డబ్బు మొత్తములను అనుదానముల ద్వారా కమీషనుకు చెల్లించవలెను.

(2) ఈ చట్టము క్రింద కృత్యములను నిర్వర్తించుట కొరకు తాను సబబని భావించినట్టి డబ్బు మొత్తమును కమీషను ఖర్చు చేయవలెను మరియు అట్టి డబ్బును ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన అనుదానముల నుండి చెల్లించదగిన వ్యయముగా భావించవలెను.

రాజ్య ప్రభుత్వములచే చేయబడిన అనుదానములు.

28.(1) రాజ్య ప్రభుత్వము ఈ విషయములో శాసనము ద్వారా శాసన సభచే చేయబడిన వినియోజనము తరువాత ఈ చట్టము నిమిత్తము వినియోగించుట కొరకు రాజ్య ప్రభుత్వము సబబని భావించినట్టి డబ్బు మొత్తమును అనుదానమల ద్వారా రాజ్య కమీషనుకు చెల్లించవలెను.

(2) ఈ చట్టము యొక్క 3వ అధ్యాయము క్రింద కృత్యములను నిర్వర్తించుట కొరకు తాను సబబని భావించినట్టి డబ్బు మొత్తమును రాజ్య కమీషను ఖర్చు చేయవలెను మరియు అట్టి డబ్బును ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన అనుదానముల నుండి చెల్లించదగిన వ్యయముగా భావించవలెను.

కమీషను యొక్క లెక్కలు మరియు ఆడిటు.

29.(1) కమీషను సముచిత లెక్కలను మరియు ఇతర సంబంధిత రికార్డులను నిర్వహించవలెను మరియు భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు సంప్రదించిన మీదట కేంద్ర ప్రభుత్వము చేత విహితపరచబడినట్టి ప్రరూపములో వార్షిక లెక్కల యొక్క వివరణను తయారు చేయవలెను.

(2) కమీషను యొక్క లెక్కలను కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు చేత మరియు అతనిచే నిర్దిష్టపరచబడినట్లుగా అట్టి అంతరావధులలో ఆడిటు చేయించవలెను మరియు అట్టి ఆడిటును నిర్వహించుటలో వెచ్చించిన ఏదేని వ్యయమును కమీషనుచే కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు చెల్లించబడవలెను.

(3) కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు మరియు ఈ చట్టము క్రింద కమీషను యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి ఆయనచే నియమించబడిన ఎవరేని వ్యక్తి, కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుగా అట్టి ఆడిటుతో సంబంధమున్న ప్రాధికారి

సాధారణంగా ప్రభుత్వ లెక్కల ఆడిటుతో ఏవిధమైన సంబంధము కలిగి ఉండునో మరియు ప్రత్యేకంగా లెక్కల పుస్తకములను, లెక్కలను, సంబంధించిన వోచర్లను మరియు ఇతర దస్తావేజులను మరియు కాగితములను దాఖలుపరచమని డిమాండు చేయుటకు మరియు కమీషను యొక్క ఏవేని కార్యాలయములను తనిఖీ చేయుటకు హక్కు కలిగియుండునో, అవే హక్కులు మరియు విశేషాధికారములను కలిగియుండును.

(4) కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేక ఈ విషయములో అతని చేత నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తి చేత ధ్రువీకరించబడినట్టి కమీషను యొక్క లెక్కలతో పాటుగా దాని యొక్క వార్షిక ఆడిటు నివేదికను కమీషను కేంద్రప్రభుత్వమునకు పంపించవలెను మరియు కేంద్ర ప్రభుత్వము ఆడిటు నివేదికను అందుకొనిన తరువాత దానిని వీలైనంత త్వరగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను.

రాజ్యకమీషను యొక్క లెక్కలు మరియు ఆడిటు.

30.(1) రాజ్య కమీషను సముచిత లెక్కలను మరియు ఇతర సంబంధిత రికార్డులను నిర్వహించవలెను మరియు భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు సంప్రదింపుతో రాజ్య ప్రభుత్వముచేత విహితపరచబడినట్టి ప్రరూపములో వార్షిక లెక్కల వివరణను తయారు చేయవలెను.

(2) రాజ్య కమీషను యొక్క లెక్కలను కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు చేత మరియు అతనిచే నిర్దిష్టపరచబడినట్లుగా అట్టి అంతరావధులలో ఆడిటు చేయించవలెను మరియు అట్టి ఆడిటుకు సంబంధించి వెచ్చించిన ఏదేని వ్యయమును రాజ్య కమీషనుచే కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు చెల్లించబడవలెను.

(3) కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు మరియు ఈ చట్టము క్రింద రాజ్య కమీషను యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి ఆయనచే నియమించబడిన ఎవరేని వ్యక్తి, కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుగా అట్టి ఆడిటుతో సంబంధమున్న ప్రాధికారి సాధారణంగా ప్రభుత్వ లెక్కల ఆడిటుతో ఏవిధమైన సంబంధము కలిగిఉండునో మరియు ప్రత్యేకంగా లెక్కల పుస్తకములను, లెక్కలను, సంబంధిత వోచర్లను మరియు ఇతర దస్తావేజులను మరియు సంబంధిత పత్రములను దాఖలు పరచమని డిమాండు చేయుటకు మరియు రాజ్య కమీషను యొక్క ఏవేని కార్యాలయములను తనిఖీ చేయుటకు హక్కు కలిగియుండునో అవే హక్కులను మరియు విశేషాధికారములను కలిగియుండును.

(4) కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేక ఈ విషయములో అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తిచేత ధ్రువీకరించబడినట్టి రాజ్య కమీషను యొక్క లెక్కలతోపాటుగా దానియొక్క వార్షిక ఆడిటు నివేదికపై రాజ్య కమీషను రాజ్య ప్రభుత్వమునకు పంపించవలెను మరియు రాజ్య ప్రభుత్వము ఆడిటు నివేదికను అందుకొనిన తరువాత దానిని రాజ్య శాసన సభ సమక్షమున ఉంచవలెను.

## అధ్యాయము - 7

## వివిధ విషయములు

సద్భావముతో తీసుకొన్న చర్యకు రక్షణ.

31. కేంద్ర ప్రభుత్వము, రాజ్య ప్రభుత్వము, కమీషను, రాజ్య కమీషను లేక కేంద్రప్రభుత్వము, రాజ్య ప్రభుత్వము, కమీషను లేక రాజ్య కమీషను యొక్క ఆదేశముల క్రింద పనిచేయుచున్న ఎవరేని సభ్యుడు లేక ఎవరేని వ్యక్తిపై, ఈ చట్టము లేక దాని క్రింద చేయబడిన ఏవేని నియమములు లేక కేంద్రప్రభుత్వము, రాజ్య ప్రభుత్వము, కమీషను లేక రాజ్య కమీషను యొక్క ఏదేని నివేదిక లేక పత్రమునకనుసరించి సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించినదేనిపైనైననూ ఎటువంటి దావా, అభియోగము లేక ఇతర శాసన చర్యలను వేయరాదు.

ఛైర్-పర్సన్, సభ్యులు మరియు ఇతర అధికారులు ప్రభుత్వ సేవకునిగా ఉండుట. 1860 లోని 45వ చట్టము.

32. కమీషను మరియు రాజ్య కమీషను యొక్క ప్రతి సభ్యుడు మరియు ఈ చట్టము క్రింద కృత్యములను నిర్వర్తించుటకు కమీషను లేక రాజ్య కమీషనులో నియమింపబడిన ప్రతి అధికారి భారత శిక్షాస్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థములో పబ్లికు సేవకునిగా భావింపబడవలెను.

కేంద్ర ప్రభుత్వము ద్వారా ఆదేశములు.

33.(1) ఈ చట్టము క్రింద దాని యొక్క కృత్యములను నిర్వహించుటలో కేంద్ర ప్రభుత్వముచే ఈయబడినట్లుగా జాతీయ ప్రయోజనములకు సంబంధించిన విధానము యొక్క ప్రశ్నగతములపై అట్టి ఆదేశములచే కమీషను మార్గదర్శింపబడవలెను.

(2) జాతీయ ప్రయోజనములకు సంబంధించిన విధానము ప్రశ్నగతమైనదా లేక ప్రశ్నగతము కాదా అనుదానిపై కేంద్రప్రభుత్వము మరియు కమీషను మధ్యన ఏదేని వివాదము ఏర్పడినట్లయితే, దానిపై కేంద్ర ప్రభుత్వము యొక్క నిర్ణయమే అంతిమమైనదై యుండును.

వివరణలు లేక సమాచారము.

34. కమీషను, కేంద్రప్రభుత్వము ఆయాసమయములందు దాని యొక్క కార్యకలాపముల విషయములో అవసరమని భావించునట్టి వివరణలను లేక అట్టి ఇతర సమాచారమును కేంద్ర ప్రభుత్వమునకు అందజేయవలెను.

నియమములను తయారుచేయుటకు కేంద్ర ప్రభుత్వము నకుగల అధికారము.

35.(1) కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటకు నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకముగాను, పైన తెలియజేసిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండాను, అట్టి నియమములు ఈ క్రింది విషయములన్నింటి కొరకు లేక ఏదేని ఒకదాని కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) ఛైర్-పర్సన్ మరియు కమీషను సభ్యుల యొక్క నిబంధనలు మరియు సేవాషరతులు మరియు 6వ పరిచ్ఛేదము క్రింద వారికి చెల్లించదగు జీత భత్యములు;

(బి) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింది సమావేశములో దాని యొక్క కార్యకలాపములను నిర్వహించుటలో కమీషనుచే అనుసరించబడు ప్రక్రియ;

(సి) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద కమీషను యొక్క సభ్య కార్యదర్శిచే వినియోగించబడు అధికారాలు మరియు నిర్వహించబడు కర్తవ్యములు;

(డి) 11వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద కమీషను యొక్క అధికారుల మరియు ఇతర ఉద్యోగుల జీతభత్యములు మరియు ఇతర నిబంధనలు, సేవా షరతులు; మరియు

(ఇ) 29వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కమీషను చేత తయారు చేయబడు లెక్కల వివరణ యొక్క ప్రరూపము మరియు ఇతర రికార్డులు.

(3) ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము, అది చేయబడిన తరువాత వీలైనంత త్వరితముగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో, అది అధివేశనము లోనున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధి వరకు ఉంచబడవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకు మించిన అనుక్రమ అధివేశనము లలోగాని చేరియుండ వచ్చును: మరియు దానిని అట్లు ఉంచిన అధివేశనముగాని దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియు లోపల ఉభయ సదనములు ఆ నియమ ములలో ఏవేని మార్పులు చేయుటకు అంగీకరించిన యెడల లేక సంధర్భానుసారముగా, ఉభయసదనములు ఆ నియమము చేయబడరాదని అంగీకరించిన యెడల ఆ నియమము అట్టి మార్పుచేయబడిన రూపములో మాత్రమే తదనంతరం ప్రభావము కలిగియుండును, లేక ప్రభావ శున్యరహిత మైనదగును. ఏదిఏమైనప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసన మాన్యతకైనను భంగము కలిగించదు.

నియమములను చేయడానికి రాజ్య ప్రభుత్వముకు గల అధికారము.

36.(1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుచేయుట కొరకు రాజ్య ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకముగాను, పైన తెలియజేసిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండాను, అట్టి నియమములు ఈ క్రింది విషయములన్నింటి కొరకు లేక ఏదేని ఒకదాని కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) రాజ్య కమీషను యొక్క ఛైర్-పర్సన్ మరియు సభ్యుని యొక్క నిబంధనలు మరియు సేవాషరతులు మరియు 20వ పరిచ్ఛేదము క్రింద వారి జీతభత్యములు;

J-152-29

(బి) 24వ పరిచ్ఛేదముతో కలిపి చదువబడిన 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4)క్రింద రాజ్య కమీషను సమావేశములో దానియొక్క కార్యకలాపములను నిర్వహించుటలో అనుసరించబడు ప్రక్రియ;

(సి) 21వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద రాజ్య కమీషను యొక్క కార్యదర్శిచేత వినియోగించబడు అధికారాలు మరియు నిర్వర్తించబడు కర్తవ్యములు;

(డి) 21వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద రాజ్య కమీషను యొక్క అధికారుల మరియు ఇతర ఉద్యోగుల జీతభత్యములు మరియు ఇతర నిబంధనలు మరియు సేవాషరతులు; మరియు

(ఇ) 30వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రాజ్య కమీషను చేత తయారుచేయబడు లెక్కల వివరణ మరియు ఇతర రికార్డుల యొక్క ప్రరూపము.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమము, అది చేయబడిన తరువాత వీలైనంత త్వరితముగా రాజ్య శాసన మండలి రెండు సదనములు కలిగియున్నప్పుడు అట్టి ప్రతి సదనము సమక్షమున లేక అట్టి రాజ్య శాసన మండలి ఒకే సదనము కలిగియున్నప్పుడు ఆ సదనము ముందు ఉంచవలెను.

ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

37.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుజరుపుట యందు ఏదైన ఇబ్బంది ఏర్పడినచో, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో ఉత్తరువు ద్వారా ప్రచురిస్తూ ఈ చట్టము యొక్క నిబంధనలకు అసంగతము కాకుండా ఆ ఇబ్బందిని తొలగించుటకై, ఆవశ్యకమని భావించినట్టి నిబంధనలను చేయవచ్చును.

అయితే, ఈ చట్టమును ప్రారంభించిన తేదీనాటి నుండి రెండు సంవత్సరముల కాలావధి ముగిసిన పిదప ఈ పరిచ్ఛేదము క్రింద ఏలాంటి ఉత్తరువును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వు, అది చేయబడిన తరువాత వీలైనంత త్వరితముగా పార్లమెంటు యొక్క ప్రతి సదనములో ఉంచవలెను.